


# నవభూమి

## జిల్లా అనుబంధం

21 నవంబర్,2024 గురువారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

◆ సీఎస్ఆర్ నిధులపై ఎమ్మెల్యేలతో కలెక్టర్ సమీక్ష




**కొత్తగూడెం నవంబర్ 20 నవభూమి ప్రతినిధి :** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు. కలెక్టరేట్లో బుధవారం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, కోరం కనకయ్యలతో పాటు వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు. ఇక్కడ ఉన్న సంస్థలు జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్ ను తమ వంతు బాధ్యతగా రెండు శాతం నిధులను అందజేయాలని ఆయన కోరారు. గతంలో సిఎస్ఆర్ నిధుల కింద జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి ప్రభావిత ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సీఎస్ఆర్ నిధులను స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అవసరమైన పనులకు ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సింగరేణి, కేటీపీఎస్, ఐటిసి, నవభారత్, బీటీపీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

◆ డీఈవో వెంకటేశ్వరచారిని సన్మానించిన జిల్లా కలెక్టర్







**అన్నాను రెడ్డి పల్లి నవంబర్ 20 నవభూమి :** అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల, జూనియర్ కళాశాల విక్రమ్ అంబలాల్ సారాబాయి ప్రాంగణంలో ఈనెల 18 నుంచి మూడు రోజులుగా నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భావించి ప్రతి విభాగాన్ని అనుక్షణం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసి వసతులు కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలలనుంచి వచ్చిన సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో దాదాపుగా 900 పైగా ప్రాజెక్ట్ లను విద్యార్థులు ప్రదర్శించగా సీనియర్, జూనియర్, ఐటీడీఏ విభాగాలుగా విభజించి న్యాయనిర్ణేతలు ఉత్తమ ప్రాజెక్ట్ లను ఆవిష్కరించిన 48 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలతో పాటు ప్రభుత్వ మెమంటోలు అందించి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సదస్సులో జిల్లా నుంచి ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడటంతో ప్రత్యేకంగా అభినందించింది మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి, జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజుగారు, సోషల్ వెల్ఫేర్ గురుకులాల జోనల్ అధికారిణి స్వరూప రాణి, విద్యాశాఖ డైరెక్టర్ పలువురు అధికారులు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## కార్మికులు అనుభవించే ప్రతిహక్కు

# ఏఐటీయూసీ కృషి ఫలితమే

◆ కార్మికవర్గం తిరగబడితే పాలకులు మెడలు వంచక తప్పదు

◆ సమష్టి ఉద్యమాలతో హక్కులు సాధించుకోవాలి

◆ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని




**కొత్తగూడెం నవంబర్ 20 నవభూమి ప్రతినిధి :** దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ కృషి, పోరాట ఫలితమేనని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం సింగరేణి రుద్రంపూర్ ఏరియా కమ్యూనిటీ హాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సభకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పనిభద్రత, కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాధ్యత అని, ఈ భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. చట్టాల, హక్కుల అమలుకోసం కార్మికులు తిరగబడాలని, కార్మికవర్గం తిరగబడితే పాలకులు మేడలువంచక తప్పదన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ కార్మికులు సమిష్టి ఉద్యమాలు, పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని, అందుకు కార్మికులను, ఉద్యోగులను చైతన్యవంతం చేసే భాధ్యత ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఐటీయూసీని జిల్లాలో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహా రావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరజాతి ప్రసాద్, వట్టికొండ మల్లికార్జున్ రావు, గౌనె మని, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న హైదరాబాద్‌లో జరిగే

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



## హాస్పటల్‌కు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకున్న వైద్యశాఖ



**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 20** :మండల కేంద్రం ఎర్రుపాలెంలో నూతనముగా నిర్మించ నున్న 30 పడకల హాస్పిటల్ కు సంబంధించిన ప్రభుత్వ భూమిని వైద్యశాఖ అధికారులకుతాసిల్దార్ మన్నె ఉష శారద బుధవారం స్వాధీనం చేశారు.డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కఆదేశాలతో ఎర్రుపాలెంలో నిర్మించ నున్న 30 పడకల హాస్పిటల్ కు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో గతలో తాసిల్దార్ ఆధ్వర్యంలో సర్వే చేసి వైద్యశాఖకు అలాట్మెంట్ చేసిన సర్వేనెంబర్ 20 లోని మూడు ఎకరముల భూమిని బుధవారం వైద్య శాఖ అధికారి డిసిహెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ కు తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అప్ప గించారు.డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో ఈరోజు ఎర్రుపాలెంలోనిప్రభుత్వ భూమిని తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవికుమార్,రాజశేఖర్, సర్వేర్ రాజశేఖర్,మధిర ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ అనిల్ కుమార్,తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది జానీ,నరేష్ పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేమికుడు రాజశేఖర్‌ను అభినందించిన డిఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్



**కొత్తగూడెం నవంబర్ 20 నవభూమి ప్రతినిధి, :** ప్రధాని నరేంద్ర మోడీ గారిచే 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసలు అందుకున్న ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్ ను షేక్ అబ్దుల్ రెహ్మాన్ డి ఎస్ పి బుధవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ నేటికీ 1604వ రోజు, సన్మాన అవార్డు గ్రహీతలకు, ప్రముఖులకు బొకేల బదులు మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఎంతో కృషి చేస్తూ, చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు ప్రకృతి హరిత దీక్ష లు ఇచ్చి మొక్కలు నాటించిటమే కాకుండా ప్లాస్టిక్ కవర్స్ వాడకుండా కాటన్ బ్యాగ్స్ వాడాలని, వన్యప్రాణుల సంరక్షణ కోసం పిచ్చుకల కు గూళ్లు పెట్టి వాటిని సంరక్షించాలని , ప్రకృతిని సంరక్షించడానికి తన వంతు బాధ్యతగా ప్రకృతి గురించి విశేష సేవలు చేస్తూ మన దేశ ప్రధాని చే గుర్తించ బడటం మన అందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి హరిత దీక్ష క్లబ్ ముఖ్య సలహాదారు .లయన్స్ క్లబ్ కొత్తగూడెం ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం రూరల్, నవభూమి, నవంబర్ 20 :** మండలంలోని పడమట తండా మాజీ సర్పంచ్ మాలోత్ పద్మ - భోజ్య నాయక్ మనవడు బారసాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, బండి జగదీష్, కొప్పుల చంద్రశేఖర్, తేజవత్ పంతులు నాయక్, తోట వీరబద్రం, గునిగంటి సురేష్, బంక వెంకట్, రాంబాబు, రవి, రాములు నాయకులు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



### డిసెంబర్ 9న హైదరాబాద్‌లో జరిగే

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**గుండాల నవంబర్ 20 నవభూమి :** ధరణి తప్పులను, భూమాత డొల్ల తనాన్ని ఎత్తి చూపుతూ, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 9న ఉదయం 10 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సు కార్యక్రమంకు సంబందించిన కరపత్రంను గుండాల మండల కేంద్రంలో తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత డిసెంబర్ 9, 2023న ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి దాదాపు సంవత్సరం కావస్తుంది. కానీ మూడు విడుతలుగా మాఫీ చేస్తున్నట్లు ప్రకటించి కేవలం 40 శాతం మందికి మాఫీ చేసి మిగతా రైతులను నిలువునా ముంచినాడు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీల లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ రూ.49,500 కోట్లు రూపాయలు అంచనా వేయగా దాన్ని 31 వేల కోట్లకు కుదించారన్నారు. చివరికి 17869.26 కోట్లు మాత్రమే రద్దు చేశారు. ఈ విధానం రైతులను నిలువునా మోసపరచడం తప్ప మరొకటి కాదన్నారు. రైతులకు పంట రుణాల మాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. రైతాంగానికి తక్షణమే ఇవ్వాలన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. పత్తి, వరి తదితర ధాన్యాలు పండించిన రైతులను గ్రామాల్లో దళారీలు మోసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వ్యవసాయ పరికరాలు సబ్సిడీలపై అందించాలని, వ్యవసాయ రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని, పంటలకు గిట్టుబాటు ధరలను ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే గత శాసనసభ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పలు వాగ్దానాలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో పడేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఒక సంవత్సరము కావస్తున్నప్పటికీ ఇంతవరకు ధరణి పోర్టల్ ను ఏ సముద్రంలో పడేసింది లేదనీ,సంపూర్ణ ప్రక్షాళన చేసింది లేదనీ ఎద్దేవా చేశారు. రైతు-కూలీ భరోసా, ధాన్యం పంటల బోనస్, నీటి మూటలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని, నూతనంగా రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని, రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి 15000 రూపాయలు అందించాలని,కవులు రైతులకు రుణమాఫీని, రైతు భరోసాను అందించాలని, ధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లించాలని, ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళనకు-ఫార్మా కంపెనీలకు పొసగదని అంటూ, లగచర్ల ఘటనపై ప్రజా కమిటీ ఇచ్చే విచారణకు ఆదేశించాలని ఫార్మా అనుమతులన్నీ రద్దుచేసి హైదరాబాద్ మహానగరం తో పాటు, సారవంతమైన తెలంగాణ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు- కూలీ పోరాట సమితి నాయకుడు మోకాళ్ళ కుమార్, వివిధ ప్రజాసంఘాలు నాయకులు ఈసం కృష్ణన్న, ముక్తి సత్యం, ఈసం పాపారావు, గుంపిడి వెంకటేశ్వర్లు, కొమరం శాంతయ్య, చంద్రయ్య దొర, వాగపోయిన సాగరన్న, ఈసం ఉదయ్, గొల్లపల్లి రమేష్, పునేం శ్రీను, మోకాళ్ళ వీరస్వామి, సోలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

◆ సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు సభ్యత్వాలు



**ఖమ్మం, నవభూమి నవంబర్ 20 :** ఇళ్ల స్థలాల కోసం గత రెండు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం తీపికబురు అందించింది. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కనకం సైదులు, బొల్లం శ్రీనివాస్ లు మాట్లాడుతూ స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం నియమ నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత అక్రిడిటేషన్ తో పాటు గత సీనియారిటీని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. జర్నలిస్టులు ఐక్యమత్యంతో త్వరగా ఇళ్ల స్థలాలు పొందాలని జర్నలిస్ట్ యూనియన్లు అభిప్రాయబడ్డాయి. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ జర్నలిస్టులు తమ హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడితేనే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో హౌసింగ్ సొసైటీకి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టులు ఎవ్వరూ అపోహలకు పోవద్దని, హౌసింగ్ సొసైటీ నియమ నిబంధనలననుసరించి అర్హత కలిగిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు న్యాయం జరుగుతుందని అన్నారు. సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాలను నమ్మొద్దని, జర్నలిస్టులు విజ్ఞతతో ఆలోచించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, వెన్నబోయిన సాంబశివరావు, మైసా పాపారావు, బత్తుల వాసు, ఆలస్యం అప్పారావు, మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు, నలజాల వెంకట్రావు, చిర్రా రవి, సత్తుపాటి రామయ్య, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసిన పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు రాజు గౌడ్

**పాల్వంచ నవంబర్ 20 నవభూమి ప్రతినిధి,:** భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను హైదరాబాద్ లోని అయన గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు కొత్తగూడెం నియోజకవర్గ పరిస్థితులను వివరించడం జరిగిందని రాజు గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో పది నెలల కాంగ్రెస్ పాలన, ఆరు గ్యారెంటీల అమలు, రైతుల సమస్యలు గురించి కేటీఆర్ ఆసక్తిగా అడిగి తెలుసుకోవటం జరిగిందని వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండాలని, పార్టీ అన్నిరకాలుగా అందరినీ ఆదుకుంటుందని, జనవరి తరువాత పార్టీలో సంస్థాగత మార్పులు పార్టీ బలోపేతం పై కేసీఆర్ దృష్టి సారిస్తారని తెలిపి నట్లు వివరించారు. ప్రస్తుతం పార్టీ లో పనిచేసే వారే పార్టీకి నిజమైన బలగం అని,పార్టీ కోసం కష్టపడే వారికి భవిష్యత్ లో మంచి సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు రాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు రాజుగౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక అయిన అశ్వరావుపేట విద్యార్థి



**అశ్వారావుపేట టౌన్ నవంబర్ 20 నవభూమి :** జిల్లా స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తన ప్రతిభను కనబరిచి అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్ సాయి కౌశిక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. రిసోర్స్ మేనేజ్మెంట్ సబ్ థీమ్ తో నాచురల్ మస్కిటో కాయిల్ తయారుచేసి రాష్ట్రస్థాయి ప్రదర్శన పోటీలకు ఎంపిక అయ్యాడు. తన ఆలోచనలతో ఉపాధ్యాయుల సహకారంతో ఈ థీమ్ ని తయారు చేశాడు. ఈ విద్యార్థి ప్రదర్శన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల ఎంఈఓ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలి

సీపీఎం



**ఖమ్మం రూరల్, నవభూమి, నవంబర్ 20 :** అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు. అర్హులకు ఇళ్ళు కేటాయించాలని కోరుతూ ఖమ్మం నగరంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీసులో క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డికి సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రాజకీయాలకతీతంగా, ఎటువంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో వేస్తున్న ఇందిరమ్మ కమిటీల్లో సీపీఎం పార్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరామన్నారు. రూరల్ లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. పాలేరు నియోజకవర్గంలో రూరల్ మండలం అతి పెద్దదిగా ఉండటం వల్ల ఎక్కువ ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన దయాకర్ రెడ్డి అన్ని విషయాలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పి.మోహన్ రావు, సీపీఎం నాయకులు మడిపల్లి వెంకన్న, షేక్ రంజాన్ పాషా, దోనోజు పాపయ్య, పగిడిపల్లి ఉపేందర్, మల్లెబోయిన రాజశేఖర్, గజ్జి పట్టాభి, జలగం వెంకట్రావు, వేగినాటి ఫ్రాన్సిస్, బోళ్ల గురునాథం, బోడపట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ వాడొద్దు

**టేకులపల్లి నవంబర్ 20 నవభూమి ప్రతినిధి;:** టేకులపల్లిలో గంజాయి, డ్రగ్స్ మీద విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు గాను టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ పోగుల సురేష్, అదేవిధంగా మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల మానేజ్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ కి అలవాటు పడడం వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించడం జరిగింది.



# ఎర్రగుంట ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పిస్తా

- ◆ చెరువు సమస్యకు పరిష్కారం చూపెడతా ◆ బైపాస్ రోడ్డు పూర్తయితే ఎర్రగుంటకు మహర్దశ
- ◆ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- ◆ అధికారులతో కలిసి ఎర్రగుంటను సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని
- ◆ ప్రజల విజ్ఞప్తులను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం





**పాల్వంచ నవంబర్ 20 నవభూమి ప్రతినిధి :** ఎర్రగుంట ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులైన త్రాగు నీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కొత్తగూడెంశాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటను ఎమ్మెల్యే కూనంనేని వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. స్థానిక ప్రజలతో అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరితగతిన ఆపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎర్రకుంట చెరువు సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపెడతానని అధికారులు సమగ్ర సమాచారం అందించాలని ఆదేశించారు. బైపాస్ రోడ్డు పూర్తయితే ఎర్రగుంటకి మహర్దశ పడుతుందిని, త్వరలోనే పనులు పూర్తి అవుతాయిని తెలిపారు. వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ తరహాలో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను మహానగరాలుగా తీర్చిదిద్దెదుకు, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని నిలిపేందుకు కృషి జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ కె సుజాత, మున్సిపల్ డిఈ, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరావు, డిఈ నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ రాణి, మిషన్ భగీరథ డిఈ, విద్యుత్ శాఖ ఏఈ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు వై వెంకట్రామయ్య, మన్నెం వెంకన్న, బొమ్మెన సత్యనారయణ, ఆదినారాయణ, లాల్ పాషా, ప్రసాద్, శంకర్, కుమార్ స్థానిక ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం 2023ను సవరించాలి

- ◆ షరతులను తొలగించి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- ◆ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మీ కుమారి



**పాల్వంచ నవంబర్ 20 నవభూమి ప్రతినిధి :** పాల్వంచ పట్టణ మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం స్థానిక సిఆర్ భవన్ లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి లక్ష్మి కుమారి పాల్గొని మాట్లాడుతూ భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ మహాసభలు ఢిల్లీలో డిసెంబర్ 6, 7, 8 తేదీలలో జరుగనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ చట్టంలో కొన్ని అత్యవసరమైన మార్పులు చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో నవంబర్ 23న రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని,ఈ సదస్సుకు మహిళలంతా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ను చట్టం చేయడంలో క్షమించరాన్ని జాప్యం చేసిన కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా భారత జాతీయ మహిళా సమాఖ్య 2021 వ సంవత్సరం సుప్రీం కోర్టులో కేసు వేయడం జరిగిందని, కోర్టుకు సమాధానం చెప్పడానికి పాలకులకు రెండు సంవత్సరాలు పట్టిందన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయాలంటే చట్టంలో రెండు షరతులు కేంద్ర ప్రభుత్వం విధించిందని, ఒకటి జనగణన రెండు నియోజకవర్గల పునర్వి భజన ఈ రెండు జరిగిన తర్వాత రిజర్వేషన్ చట్టం అమలు చేస్తామని చెప్పింది కానీ ఈ అంశాలకు చట్టానికి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తూ, తక్షణమే షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చేయకపోతే మహిళా లోకం తిరుగుబాటు చేయటం తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షురాలు వీసంశెట్టి పద్మజ, గాలి పద్మ, దాసరి లక్ష్మి, వడ్లకొండ మేరమ్మ, రేగు హేమలత, కమటం ఈశ్వరమ్మ, అనసూర్యమ్మ, బానోత్ ఉష, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ ఎర్ర జెండా

- ◆ సిపిఐని మరింత బలోపేతం చేయండి
- ◆ సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మంనగరం, నవభూమి,నవంబర్20 :** పేద సమస్యలపై నికరంగా పోరాడేది ఎర్ర జెండా మాత్రమేనని ప్రజలతో మమేకమవుతూ ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే కమ్యూనిస్టు పార్టీని –మరింత బలోపేతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. రఘునాథపాలెం మండల పరిధిలోని పంగిడి, ఈర్లపుడి సహ పలు గ్రామాల్లో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో పోటు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో ప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి తరాలకు అందించడంతో పాటు శత వసంత ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించిందన్నారు. వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచి అనేక గ్రామాలను నిర్మించి దన్నుగా నిలిచిన చరిత్ర సిపిఐది అన్నారు. రఘునాథపాలెం మండలంలో కమ్యూనిస్టుపార్టీకి ఉన్న ఆదరణకు అనుగుణంగా ప్రజా ఆందోళనలు, ఉద్యమ నిర్మాణాలు జరగాలని ప్రసాద్ ఆకాంక్షించారు. కమ్యూనిస్టు పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున ఉత్సుకత ప్రదర్శిస్తున్నారని వారి అభిమానానికి అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ పని చేస్తుందని ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సిపిఐ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రావణ్, శివనాయక్, బానోత్ రవి, జాప్లా నాయక్, రామా నాయక్, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐని మరింత బలోపేతం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, నవభూమి నవంబర్ 20 :** పేదల సమస్యలపై నికరంగా పోరాడేది ఎర్ర జెండా మాత్రమేనని ప్రజలతో మమేకమవుతూ ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే కమ్యూనిస్టు పార్టీని -మరింత బలోపేతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. రఘునాథపాలెం మండల పరిధిలోని పంగిడి, ఈర్లపుడి సహా పలు గ్రామాల్లో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో పోటు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో ప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి తరాలకు అందించడంతో పాటు శత వసంత ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించిందన్నారు. వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచి అనేక గ్రామాలను నిర్మించి దన్నుగా నిలిచిన చరిత్ర సిపిఐది అన్నారు. రఘునాథపాలెం మండలంలో కమ్యూనిస్టుపార్టీకి ఉన్న ఆదరణకు అనుగుణంగా ప్రజా ఆందోళనలు, ఉద్యమ నిర్మాణాలు జరగాలని ప్రసాద్ ఆకాంక్షించారు. కమ్యూనిస్టు పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున ఉత్సుకత ప్రదర్శిస్తున్నారని వారి అభిమానానికి అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ పని చేస్తుందని ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సిపిఐ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రావణ్, శివనాయక్, బానోత్ రవి, జామ్లా నాయక్, రామా నాయక్, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దిశా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శించిన మందకృష్ణ మాదిగ





**ఖమ్మంనగరం, నవభూమి, నవంబర్20 :** వికలాంగుల హక్కుల పోరాట సమితి చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలపడానికి వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దిశా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శించి ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించి వారి మనలను పొందాలని సూచించారు . ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి రణదేవ్, మేనేజ్మెంట్ మేకర్ న్యాయవాది సుగుణారావు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుండె పాక నరసయ్య, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, తూరుగంటి అంజయ్య, బచ్చుల కూర వెంకటేశ్వరరావు, నూకల నాగేశ్వరరావు, గోవింద నాగేశ్వరరావు, సామిన బోయిన రమేష్, రాకేష్, అనిల్, దిశా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకల్లో పాల్గొన్న

# రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల







**పాల్వంచ నవంబర్ 20 నవభూమి ప్రతినిది,:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధి లోని అన్నపురెడ్డిపల్లిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖా ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన బుధవారం నాటితో ముగిశాయి. చివరిరోజు ముగింపు వేడుకల్లో ఆశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ ల తోపాటు డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల ను అతిథులు శాలువా, బొకేలతో సన్మానించారు. గత మూడు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కొత్వాల శాలువా, బొకేలతో సన్మానించారు. శివాలయంలో పూజల్లో పాల్గొన్న కొత్వాల అన్నపురెడ్డిపల్లి లోని శివాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా విద్యా శాఖాధికారి ఎం వెంకటేశ్వరాచారి, చలపతి రాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పిటేటి నర్సింహారావు, కందుకూరి రాము, నున్నా జగదీష్, దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి నిర్వహిస్తున్న ధర్నా

◆ సంఘీభావం తెలిపిన మందకృష్ణ మాదిగ





**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, నవంబర్20 :** కలెక్టర్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి చేస్తున్న ధర్నాకు సంఘీభావం మందకృష్ణ మాదిగ తెలిపారు . ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ లో మాట ఇచ్చి సంవత్సరం గడిచిన వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు నుండి 6000 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే వితంతువులకు మరియు ఆసరా పెన్షన్ పెంచలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాట ప్రకారం ఇచ్చిన హామీను వెంటనే హామీలు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని గతంలో ఉన్న ప్రభుత్వాలు మాట ఇచ్చి వెంటనే ఒక నెల రోజులు లోపు అమలు చేయడం జరిగింది. కానీ రేవంత్ రెడ్డి మాట తప్పిండు కావున ఈనెల 26 తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి కి పిలుపునివ్వటంజరిగింది. హైదరాబాద్ లో జరిగే ధర్నాకు లక్షల మంది ఆసరా పెన్షన్ దారులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పాలకితి సీతారాములు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బొజ్జ జీవరత్నం, అధికార ప్రతినిధి తోటపల్లి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుప ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి గుడి బండ్ల సురేష్, ఖమ్మం టౌన్ గౌరవ సలహాదారులు వేముల ఉపేంద్ర, మహిళా ఇరుకు భూలక్ష్మీ, కొణిజర్ల మండల అధ్యక్షుడు బానోత్ సైదులు, బోనకల్ మండల నాయకులు సాదినేని భద్రయ్య, ఖమ్మం రూరల్ మండల నాయకులు దగ్గుపాటి ఉపేంద్ర, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీను, కాశీ మల్లీ వీరాస్వామి, ముదిగొండ మండల నాయకులు వెల్పుల వెంకయ్య, గుంజాలూరి రాంబాబు, తిరుమలాయపాలెం మండల నాయకులు సైదాభీ, మల్సురీర్, నేలకొండపల్లి మండల నాయకులు లక్ష్మణ్, బజార్ మంగమ్మ, కూసుమంచి మండల నాయకులు మల్లిఖార్జున, వీరభద్రం, ఎంఎస్పీ జాతీయ నాయకులు ఎపూరి వెంకటేశ్వరరావు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య, ఎంఎస్పీ జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సునీల్, రాము, నూకల నాగేశ్వరరావు, బాకీ శ్రీను, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాల ఆవిష్కరణ



**టేకులపల్లి నవంబర్ 20 నవభూమి ప్రతినిథి :** టేకులపల్లిలోని సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో భద్రాద్రి సేవాలాల్ సేన కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సెంట్రల్ కమిటీ చైర్మన్ ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తెలంగాణలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగిందనీ, అందులో భాగంగానే టేకులపల్లి మండలం సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ 8వ తారీఖున మొదలుకానుంది. గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు. ఈ యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఏజెన్సీ పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవిరాథోడ్, రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్, రాష్ట్ర ధర్మ జాగరణ సేన ప్రధాన కార్యదర్శి మంగీలాల్ నాయక్, ధర్మ ప్రచారకులు మంగతీయ, సేవాలాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి లాలు నాయక్, ధర్మ జాగరణ సేన జిల్లా ప్రచార కార్యదర్శి సేవల్ శ్రీ గణేష్ పూజారి, టేకులపల్లి మండలాధ్యక్షులు కిషన్ నాయక్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలి

### జిల్లా సహకార అధికారి ఖుర్షీద్



**టేకులపల్లి నవంబరు 24 నవభూమి ప్రతినిధి,** : జిల్లాలో సహకార సంఘాలు పరిపుష్టంగా ముందుకు సాగాలంటే రైతులు వారితోపాటు సహకార సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు తమ వంతు కృషి చేయాలని జిల్లా సహకార అధికారి ఖుర్షిది అన్నారు. 71వ అఖిలభారత సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా టేకులపల్లిలోని బేతంపూడి సొసైటీ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు లక్కినేని సురేందర్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో ఖుర్షిద్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, నీతి, నిజాయితీ, పరోపకారం అంశాలతో సంఘాలను ముందుకు తీసుకెళ్లడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టార్ రాజేష్, సీనియర్ ఇన్స్పెక్టర్ కనకదుర్గ, డిసిసిబి మేనేజర్ విజయ, సంఘం డైరెక్టర్లు లక్కినేని శ్యాం, మోహన్, లక్ష్మీనారాయణ, ఉదయ్, చందర్, ఇస్తారి, సంఘం కార్యదర్శి ప్రేమాచారి, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు సిబ్బంది హుస్సేన్, గురుమూర్తి, వీరలాల్, మోతిలాల్, ప్రతాప్ రైతులు దళ్ సింగ్, కృష్ణ, మల్లయ్య, బాబు, దేవ్ సింగ్, భాస్కర్, బావ సింగ్, వెంగళరావు, రవి, బాలు, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చంద్రుగొండకు ద్వితీయ బహుమతి



**చంద్రుగొండ నవంబర్ 20 నవభూమి :** అన్నపురెడ్డిపల్లిలో గత మూడు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చంద్రుగొండ మండల సెయింట్ జోసఫ్ హై స్కూల్ విద్యార్థులు ఎన్.జ్యోతి, పి.జాహ్నవి శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదగా జిల్లాస్థాయి ద్వితీయ బహుమతిని విద్యార్థులు అందుకున్నారు. జిల్లాలోని 23 మండలాల నుండి కొత్తగూడెం త్రివేణి స్కూల్ మొదటి బహుమతి రెండవ బహుమతిగా చంద్రుగొండ మండలంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి, జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు, సోషల్ వెల్ఫేర్ గురుకులాల జోనల్ అధికారిణి స్వరూప రాణి, విద్యాశాఖ డైరెక్టర్, పలువురు అధికారులు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులతో పాటు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు వీరబోయిన నరేష్, పీటీ. ఆఫ్రిద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# రూ.2.48 కోట్ల గంజాయి దహనం

**మామిళ్లగూడెం-నవభూమి** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకున్న గంజాయిని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం దహనం చేశారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు, అశ్వారావుపేట, పాల్వంచ స్టేషన్ల పరిధిలో 54 కేసుల్లో పట్టుబడిన రూ.2.48 కోట్ల విలువైన 993 కేజీల గంజాయిని ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్‌లో దహనం చేశారు. కొత్తగూడెం స్టేషన్‌లో 25 కేసుల్లోని 33.790 కేజీలు, పాల్వంచ స్టేషన్‌లో 15 కేసుల్లోని 408.371 కేజీలు, మణుగూరు స్టేషన్‌లో 2 కేసుల్లో 52.520 కేజీలు, ఇల్లెందు స్టేషన్‌లో 10 కేసుల్లో 108.372 కేజీలు, అశ్వారావుపేట స్టేషన్‌లో 2 కేసుల్లో పట్టుకున్న 37.500 కేజీల.

# గ్రంథాలయ వారోత్సవాలలో శ్రీ భాస్కరా స్కూల్ విద్యార్థుల హవా





**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 20 :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వ్యాచారచన పోటీల్లో మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు అన్ని విభాగాల్లోనూ రాణించి తమహవాకొనసాగించారు. ఎరుపాలెం గ్రంథాలయ శాఖ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎర్రుపాలెం మండల స్థాయి లో నిర్వహించిన వ్యాస రచన డిబేట్,క్రీడలు సామర్థ్య పోటీలలో స్థానిక మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యధిక ప్రథమ స్థానాలు సాధించిఉత్తమవిజేతలుగా నిలిచారని పాఠశాల కరెస్పాండెంట్ భట్ల పెను మర్రు సూర్యనారాయణ తెలిపారు. బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ముగింపు సభనిర్వహించారు. 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగిన వివిధ వ్యాచరచన పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందించారు. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఎంఈఓ మురళీమోహన్, సర్దార్ జమలాపురపు కేశవరావు మెమోరియల్ జూనియర్ కాలేజీ ఫౌండర్ ప్రిన్సిపాల్ జమలాపురపు గోపాలకృష్ణ రావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బి సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఆర్ హేమంత్ రెడ్డి,ఎర్రుపాలెం ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజు, భాస్కర స్కూల్ డైరెక్టర్ బి వెంకటేశ్వర రావు,యోగా నంద బుచ్చిబాబు,శాఖా గ్రంథాలయం అధికారి ఎం శ్రీనివాసరావు,ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో పాల్గొని. విజయం సాధించిన విద్యార్థులను శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ భట్లపెనుమర్తి సూర్య నారాయణరావు,బి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు కాటయ్య,టీవిఆర్, గిరిబాబు,వాసు,ఇబ్రహీం, జానకిరామిరెడ్డి,పద్మజ, ప్రియాంక,పర్వీన,మేరీ సిబ్బంది,విద్యార్థులు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

# ఇల్లెందులో నవంబర్ 30, డిసెంబర్ 1న ఉర్సు ఉత్సవాలు

◆ **నాగుల్ మీరా 22వ ఉర్సు ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**









**ఇల్లెందు టౌన్ నవంబర్ 20 నవభూమి ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణం సమీపంలోని సత్యనారాయణపురం నాగుల్ మీరా దర్గా షరీఫ్, ఉర్సు ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. కుల మతాలకు అతీతంగా ఈ ప్రాంత భక్తులే కాక రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులతో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించు నాగుల మీరా దర్గా ఉర్సు ఉత్సవాల ప్రచార వాల్ పోస్టర్ను బుధవారం దర్గా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1972 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం రెండు రోజులపాటు నిర్వహించు ఈ ఉర్సు ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వచ్చి నాగుల్ మీరా దర్గాని సందర్శించి మొక్కులు చెల్లించుకుంటారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30, డిసెంబర్ 1న జరుగు కార్యక్రమాలకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాలికులు పుట్ట శ్రీను, పులిగండ్ల మాధవరావు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు







**కొత్తగూడెం నవంబర్ 20 నవభూమి ప్రతినిధి :** జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు ప్రగతి మైదానం కొత్తగూడెం లోబుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లూయిస్ బ్రెయిల్లీ, స్టీఫెన్ హాకింగ్, పారా ఒలంపిక్స్ లో గెలుపొందిన వారిని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో జిల్లాను ముందు ఉంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి లో జరుగు పోటీలలో కూడా పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. రన్నింగ్, చేస్, షార్ట్ పుట్, కారమ్స్, ట్రై సైకిల్ రెస్ వంటి ఆటల పోటీలలో పాల్గొనీ మొదటి స్థానంలో నిలిచిన వారిలో శారీరక దివ్యాంగులలో శృతి, నాగేంద్ర బాబు, శైలజ, ఖాసిం, దీపిక, అంధులలో సందీప్, వైశాలి, నరేందర్, రమణయ్య, నంద కిషోర్, బధిరులలో సాయి కౌశిక్, అనిత, అన్నపూర్ణ, సాగర్, శ్రావణ్ మరియు మానసిక దివ్యాంగులలో రవీందర్, సమతా శ్రీ, ముష్కాన్, నారాయణ, వైష్ణవి మొదటి స్థానంలో గెలుపొందిన వారికి మెడల్స్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, ప్రసాద్, క్రిసోలిక్, కృష్ణ వేణి, వికాసం స్కూల్ సిబ్బంది అరుణ, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు జి. సతీష్, రమణయ్య, రామ లింగ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు సుధీర్, లక్ష్మయ్య, మంజిలాల్, కనక దుర్గ, సంతోష్, స్పెషల్ స్కూల్స్ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు, హబ్ స్టాఫ్ రూప, సాహితీ, మౌనిక, స్వాతి, ఐసీపిఎస్ స్టాఫ్ సందీప్, రంజిత్, నాగరాజు, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నాగేశ్వర రావు, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**కొత్తగూడెం నవంబర్20 నవభూమిప్రతినిధి** :అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల చేత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించారు.స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇక్రా పాఠశాలలో కూడా ప్రతిజ్ఞ చేశారు. మేము ఎలాంటి మత్తు పదార్థాలను ఉపయోగించము. వాటి అమ్మకం, రవాణా మరియు తదితర కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాలుపంచుకోము. పై విషయాల్లో మేము, మా తోటి విద్యార్థులు ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు మా వంతు కృషి చేస్తాం. ఇంటర్ నెట్ మాధ్యమాన్ని వ్యక్తి గత మరియు సామాజిక వికాసానికి మాత్రమే ఉపయోగిస్తాము. ఇంటర్ నెట్ నందు అశ్లీల మరియు అసభ్యకరమైన విషయాల నుండి దూరంగా ఉంటూ, తోటి విద్యార్థులను కూడా వీటి నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేస్తాం.మేము మా తోటి విద్యార్థులను ఎలాంటి హింసకు గురి చేయుము. ప్రతి ఒక్కరి వ్యక్తి గత స్వేచ్ఛను గౌరవిస్తాం. పిల్లల పై లైంగిక వేదింపులు నేరంగా భావిస్తున్నాం. మేము మా వ్యక్తి గత భద్రతా గురించి అప్రమత్తంగా ఉంటూ , ఇతరుల రక్షణకు తోడుగా ఉంటాము. ఎలాంటి లైంగిక వేదింపులు నా దృష్టికి వచ్చినా మేము భయపడకుండా ఫిర్యాదు చేస్తాం, ఇట్టి విషయాలు పట్ల ఎల్లప్పుడూ బాధ్యతగా వ్యవహరిస్తామని నా కుటుంబం పాఠశాల, సమాజం, తెలంగాణ రాష్ట్రం మరియు నా మాతృభూమి భారతదేశం గర్వించే లా ఉంటాం అని విద్యార్థులు ఆరాధ్య, తెలుగు లో, ఇంగ్లీష్ లి హిమ వర్షిని, సీమా నౌషిన్. ఉర్దూ లో. ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు ప్రసన్న, నీలా నుసరత్, విజయలక్ష్మి, సరస్వతి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాష్ట్ర ఫుట్బాల్ జట్టుకు కోచింగ్ క్యాంప్



**కొత్తగూడెం నవంబర్ 20 నవభూమి ప్రతినిధి :** జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్ 17 బాలుర రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరచిన క్రీడాకారులను ఎంపిక చేసిన విషయం విదితమే. ఎంపికైన తెలంగాణ రాష్ట్ర జట్టు ఈ నెల 30 తేదీ నుంచి డిసెంబర్ 6 వ వరకు జమ్మూ కాశ్మీర్ లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారు.జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే జట్టులో క్రీడాకారులు వివిధ జిల్లాల వారు ఉండటం వల్ల జట్టు సమన్వయం కోసం బుధవారం నుండి 5 రోజుల పాటు ప్రగతి మైదానంలో శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కల్పించనున్నట్లు, శిక్షణా శిబిరానికి శిక్షకులుగా గౌతంపూర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ కోచ్ పనిచేస్తున్న బట్టు ప్రేమ్ కుమార్ వ్యవహరించనున్నారు.

## ఆహారం కల్తీ చేస్తే కఠిన చర్యలు

**మామిళ్లగూడెం-నవభూమి** : ప్రజలు ఇష్టంగా తినే ఆహార పదార్థాలను కల్తీ చేసినా, నాసిరకంగా తయారు చేసి విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్టేట్ ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు స్పష్టం చేశారు. స్టేట్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఆదేశాల మేరకు స్టేట్ ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృంద అధికారులు.. జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంలో పర్యటించారు. నగరంలోని పలు ఆహార పదార్థాల తయారీ కేంద్రాలనుబీ అల్లం వెల్లుల్లి స్టోరేజ్, విక్రయ కేంద్రాలనుబీ మిఠాయి తయారీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిక్కాబజార్‌లోని మ్యాజిక్ అల్లం, వెల్లుల్లి తయారీ కేంద్రంలో నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించారు.

# మత్తు పదార్థాల నివారణకై పటిష్టమైన చర్యలు

◆ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన








**కొత్తగూడెం నవంబర్ 20 నవభూమి ప్రతినిధి** :జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన వాటిల్లే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కొందరు మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, మత్తు వలన విచక్షణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అలాంటివారిలో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ప్రకటనలో వెల్లడించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా యువత భవిష్యత్తు నాశనం కాకూడదనే సదుద్దేశంతో పోలీస్ శాఖ తరపున ఇలాంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలో ర్యాగింగ్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని స్కూళ్లు, కళాశాలలో యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేసినా,విక్రయించినా, వినియోగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆ దిశగా పటిష్టమైన ప్రణాళికతో జిల్లాలోని పోలీసు అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలను కోరారు.

# జూలూరుపాడులో పత్తి వ్యాపారులు కొనుగోళ్లు నిలిపివేత

◆ మెరుపు వేగంతో నడి రోడ్డుపై ధర్నాకు దిగిన పత్తి రైతులు

◆ సుమారు గంటకు పైగా వాహనాల నిలిపివేత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు

◆ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్

◆ వ్యాపారులతో చర్చించిన జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీం

◆ యధావిధిగా కొనసాగిన పత్తి కొనుగోళ్లు







**జూలూరుపాడు,నవంబర్ 20(నవభూమి ప్రతినిధి)** :బుధవారం తెల తెల వారుతుండగనే యధావిధిగా పత్తి రైతులు సుదూర ప్రాంతాల నుంచి పత్తిని తమ వాహనాలలో స్థానిక ఉప మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు.వ్యాపారులు సైతం విచ్చేశారు కొనుగోళ్లు మాత్రం చేయకుండా మిన్నకుండి పోయారు.రైతులకు ఏం జరిగిందో అర్థం కాక బిత్తర పోయారు.వ్యాపారులను వాకాబు చేస్తే కొనుగోళ్ల నిలిపి వేసినట్లు సమాచారం ఇచ్చారు.అవాక్కయిన రైతులు దిక్కు తోచని స్థితిలో పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మెరుపు వేగంతో ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారి పై ధర్నా రాస్తారోకో నిర్వహించారు.రైతులకు సంఘీభావం గా వామపక్ష పార్టీల నాయకులు మద్దుతు తెలిపారు.దాదాపు గంట సేపు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసారు.విషయం తెలుసుకున్న కొత్తగూడెం డి ఎస్ పి షేక్ అబ్దుల్ రెహమాన్ ముందస్తు సమాచారం లేకుండా కొనుగోళ్లు నిలిపి వేతతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు ఇబ్బంది పడుతున్నారని నేడు పాత పద్దతిలో కొనుగోలు చేయాలని సూచించినట్లు సమాచారం.అనంతరం రైతుల తో చర్చించి మార్కెటింగ్ అధికారులకు కబురు పెట్టి ట్రాఫిక్ పునరుద్ధరణ కు చర్యలు తీసుకున్నారు.హుటాహుటిన జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం ఎ ఆలీం విచ్చేసి వ్యాపారులతో చర్చించి యధావిధిగా పత్తి కొనుగోళ్లు కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.కొనుగోళ్లు నిలిపివేత కు కారణం....మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారులు వ్యవహరిస్తూ తూకం లో తరుగు పేరుతో క్వింటా కు రెండు కిలోలు తీయటం,హమాలీ చార్జి క్వింటా కు కేవలం ముప్పై రూపాయలు మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా వ్యాపారులు 80 రూపాయలు పైచిలుకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు రావటం తో మంగళ వారం మార్కెటింగ్ జిల్లా అధికారి ఎం ఎ అలీమ్ వ్యాపారులతో ఏనుకూరు మార్కెట్ కమిటీ కార్యాలయం లో ట్రేడర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి నిబంధల మేరకు కొనుగోళ్లు చేయాలని తరుగు తీయ వద్దని,హమాలీ చార్జీ కేవలం ముప్పై రూపాయలు మాత్రమే తీసుకోవాలని, ప్రతి రోజు ఉదయం 7.30 గంటలకు రైతుల సమక్షంలో జెండా పాట నిర్వహించాలని, వే బ్రిడ్జి లను రైతుల తో కలసి పరిశీలించాలని ఆదేశించారు.అందుకు భిన్నంగా వ్యాపారులు రైతులను మోసం చేస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించినట్లు సమాచారం.అంగీకరించిన వ్యాపారులు బుధవారం కొనుగోళ్లు నిలిపి వేసి సహాయ నిరాకరణ పాటించారు.మార్కెటింగ్ అధికారులు,వ్యాపారుల కు జరిగిన చర్చల వివరాలు వెల్లడి కాలేదు.కొనుగోళు యధావిధిగా జరిగాయి.గురువారం నుంచి పత్తి కొనుగోలు ఎలా జరగనుందో తెలియనుంది.



# ఘనంగా మొహమ్మద్ దాదా జయంతి



**కొత్తగూడెం నవంబర్ 20 నవభూమిప్రతినిది,:** రామవరం ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో అమరజీవి మహమ్మద్ దాదా స్తూపం దగ్గర 58వ జయంతి సందర్భంగా బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలీం ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జములయ్య మాట్లాడుతూ మొహమ్మద్ దాదా లేని లోటు తీర్చలేనిదని ఆటో వర్కర్స్ సమస్యలు తన సమస్యలుగా భావించి ముందుండి పరిష్కరించేవాడని ఆటో వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అనేక పోరాటాలు చేసి ఆనాటి ప్రభుత్వాలు తనపై అనేక కేసులు నమోదు చేసి జైలుకు సైతం పంపించారని కుల మతాలకు అతీతంగా సేవలు చేసేవాడని ముస్లిం అయినప్పటికీ ఆటో యాక్సిడెంట్లు ఎక్కువ అవుతున్నాయని రామవరం ఆటో స్టాండ్ దగ్గర అమ్మవారి గుడిని ప్రతిష్టించడం గర్వకారణమని నేటి సమాజానికి ఆదర్శంగా నిలబడ్డాడని మొహమ్మద్ దాదా ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదే తనకు ఇచ్చే నిజమైన నివాళులని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి కృష్ణ, హరినాథ్, బడుగు భాస్కర్, జనార్ధన్, జలీల్, అబ్బులు, బత్తుల సత్యనారాయణ,పాషా, హమీద్, జానీ,అజీమ్,గురుమూర్తి, అనీఫ్, సలీం, కన్నా, హబీబ్, యూసుఫ్, పాటి మోహన్, కనుకుంట్ల శ్రీను, రవి, ముస్తఫా, భాష, జంజర్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తల సమావేశం




**చర్ల నవంబర్ 20 నవభూమి ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తిప్పాపురం గ్రామం పెద్దముసీలేరు గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ స్థాయి సమావేశం లో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను దుయ్యబట్టారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసి మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ ఒకటో తారీకు చర్ల శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగే మండల స్థాయి సమావేశానికి అత్యధికంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని ఈ యొక్క సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్ డి అజీజ్, కాకి అనిల్, తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు, పాయం శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆహుతులను ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు









**ఖమ్మం నగరం, నవభూమి, నవంబర్20 :** భక్త రామదాసు కళాక్షేత్రం లో ప్రదర్శించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నాటకం , సంఘం శరణం గచ్చామి నాటకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ప్రతి నెలా జరిగే ఈ నాటక ప్రదర్శనలను ఖమ్మం నగరంలోని ప్రతి ఒక్కరూ హాజరై వీక్షించ వచ్చని నిర్వాహకులు తెలిపారు.

# పత్తి రైతుల తిరుగుబాటు

**ఖమ్మంనగరం, నవభూమి, :**ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పత్తి యార్డు సందర్శనకు వచ్చిన సీసీఐ అధికారులపై పత్తి రైతులు సోమవారం తిరగబడ్డారు. ఖమ్మం ఏఎంసీలో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయడం లేదని, అనేక కొర్రీలు పెట్టి తమను నిలువు దోపీడీ చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వారిని ఘెరావ్ చేశారు. సీసీఐ మేనేజర్ అర్జున్, అసిస్టెంట్ మేనేజర్ అవినాశ్ కలిసి సోమవారం ఖమ్మం ఏఎంసీ పత్తి యార్డులో పత్తి క్రయవిక్రయాల సందర్శనకు వచ్చారు. వీరిని చూసి ఆగ్రహానికి గురైన రైతులు వెంటనే వారిని చుట్టుముట్టి నిరసన తెలిపారు. ఇక్కడి ఖరీదుదారులు సవాలక్ష కొర్రీలతో తమను అరిగోస పెడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఏఎంసీలో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయకుండా పరోక్షంగా ప్రైవేట్ వ్యాపారులకు సహకరిస్తున్నారంటూ ఘోరావ్ చేశారు. ఏముఖం పెట్టుకొని మార్కెట్ యార్డులో తిరుగుతున్నారని రైతులు తిరగబడ్డారు. తేమ శాతం 12లోపు ఉన్నదీ లేనిదీ తమకు తెలియకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు ఎంత తక్కువ ధర చెప్పినా అంతే అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ అధికారుల వైఖరి కారణంగానే తాము మద్దతు ధర పొందలేక పోతున్నామని మండిపడ్డారు. దీంతో అక్కడికి వచ్చిన జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎంఏ అలీం, మార్కెట్ కమిటీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్‌లు రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా వినలేదు.



# ప్రజాపాలన మాటలు.. నియంతృత్వ పోకడలు

## భూముల సేకరణపై బలవంతం వద్దు - వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు



**కారేపల్లి,నవభూమి, నవంబర్20 :** కాంగ్రెస్ ప్రభుత్వం మాటలలో ప్రజాపాలన అంటూ నియంతృత్వ పోకడలు పోతుందని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ నియంతృత్వ పోకడలతో గత పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అదే వ్యవహార శ్కైలీని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. లగచర్ల పార్మసిటీకి భూ సేకరణ విషయంలో ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరించటం మానుకోవాలన్నారు. పేదలు భూములు ఇవ్వమని నిరసన తెల్పితే వారిని జ్కెలులో పెట్టి భయభ్రంతులకు గురిచేయటం దేనికి నిదర్శనమన్నారు. లంగచర్లలో బాధితులను కలవటానికి వెళ్తున్న వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రమావత్ శ్రీరామ్‌నాయక్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడు శోభన్‌నాయక్ ఇతర ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అడ్డుకోని అరెస్టు చేయటం అప్రజాస్వామ్యమన్నారు. పెద్దల భూముల ధరల పెంపుకు పేదల భూములను లాక్కొవటం సరికాదన్నారు. అక్రమంగా అరెస్టు చేసినవారినందరినీ వెంటనే మే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల లో భూ సేకరణ మానుకోవాలని లేకుండా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం ఉధృతంచేస్తామన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

## డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా



**ఖమ్మంనగరం, నవభూమి, నవంబర్20 :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, వీటిని విద్యార్థులు, ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ పాతిమా జోహారా అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్బంగా ఆటల పోటీలు వ్యాసరచన పోటీలు ముగ్గుల పోటీలలో విజేతలకు డిప్యూటీ మేయర్ బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదివి గ్రూప్- 4, ఏఈ, ఎక్సైజ్ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ ఎంఈవో వీరాస్వామి, ఖమ్మం శాంతినగర్ హైస్కూల్ హెచ్ఎం డాన్ బోస్కో, గ్రంథాలయ కార్యదర్శి వి. అర్జున్, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం యూనియన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి ఇమామ్, గ్రంథాలయ ఉద్యోగులు భాస్కర్ కనకవల్లి లలిత, కుమారి, రవి బాబు, విజయ కుమారి, రోజా, కిషోర్, శ్రీనివాస్, రోహిత్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# దూది రైతులు దుఖం

**ఖమ్మం–నవభూమి, :** పంట సీజన్‌కు రెండు నెలల ముందు నుంచే జిల్లాలో భారత పత్తి సంస్థ(సీసీఐ) కేంద్రాల ఏర్పాటుకు అధికారులు అనేక కసరత్తులు చేసినప్పటికీ ఆశించిన ఫలితం కన్పించడం లేదు. 'సీసీఐ కేంద్రాలు ఉన్నాయా?' అంటే 'ఉన్నాయి' అనే రీతిలో మాత్రమే అవి దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది వానకాలం సీజన్ పత్తి పంటను కొనుగోలు చేయించేందుకు జిల్లా అధికారులు ఆయా మండలాల్లో తొమ్మిది సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కానీ ప్రధానమైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మాత్రం ఏర్పాటు చేయలేదు. కేవలం జిన్నింగ్ మిల్లులు ఉన్న చోట ఆయా మిల్లుల ఆవరణలో మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఖమ్మం ఏఎంసీలో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయనప్పటికీ ఇక్కడి పత్తి యార్డులో ప్రైవేటు వ్యాపారులు రైతుల పత్తిని కొనుగోలు చేస్తారు. అయినా ఇక్కడికి రోజుకు 30 వేల నుంచి 40 వేల వరకూ పత్తి బస్తాలను జిల్లా రైతులు, పొరుగు జిల్లాల రైతులు తీసుకొస్తున్నారు.

# ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలి

- తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి
- ఆహార భద్రత చట్టం ఉల్లంఘనలపై డీఆర్డీవోకు ఫిర్యాదులు అందించాలి
- ఏన్కూర్, వైరా, కొణిజర్ల మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఫుడ్ కమీషన్ సభ్యులు












**ఖమ్మం నవభూమి బ్యూరో, నవంబర్ 20 :** ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అన్నారు. బుధవారం తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి లు ఏన్కూర్, కొణిజర్ల, వైరా మండలాల్లో పర్యటించి ఏన్కూరులో అంగన్వాడి కేంద్రం, కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, హిమామ్ నగర్ గ్రామంలో చౌకధరల దుకాణం, కొనిజర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, తనికెళ్ళ గ్రామంలోని కస్తూరిబా బాలుర రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఏన్కూరు అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రంలో ఉన్న కోడిగుడ్ల సైజ్ , నాణ్యతను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పోషకాల లోపం పిల్లల గుర్తింపు, అనీమియా గర్భిణీ మహిళల గుర్తింపు, వారికి ఐరన్ మాత్రలు సరఫరా, మొదలగు వివరాలు తెలుసుకున్నారు. ఏన్కూరు కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి బాలికల రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి ఎంత మందికి 12 శాతం ఉందో తెలుసుకున్నారు. కేజీబీవి వంటశాలలో గుడ్ల సైజ్, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఏన్కూరులో రేషన్ షాప్ ను తనిఖీ చేసి రేషన్ షాపు పరిధిలో ఆహార భద్రత కార్డులు, అంత్యోదయ కార్డులు ఎన్ని ఉన్నాయి, బియ్యం, ఆయిల్ నాణ్యత గా సరఫరా చేస్తున్నారా లేదా అని పరిశీలించి, రేషన్ కార్డుదారులతో బియ్యం సరిగ్గా సరఫరా అవుతుందా, ఓటిపి సమస్యలు ఏమైనా ఉన్నాయా వంటి వివరాలను ఆరా తీశారు. ఏన్కూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం నాణ్యత, పిల్లలకు అందే చదువు, పౌష్టికాహారం వివరాలు తెలుసుకున్నారు. వైరా ఎం.ఎల్.ఎస్. పాయింట్ పరిశీలించి, బియ్యం, చక్కెర స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ రవాణాలో పట్టుకున్న బియ్యం, చక్కెర ఎన్ని రోజుల వ్యవధిలో డిస్పోజ్ చేస్తున్నారు, తదితర వివరాలను తెలుసుకున్నారు. కొణిజర్ల పి.హెచ్.సి. పరిశీలించిన ఫుడ్ కమీషన్ సభ్యులు రోగులకు ఎటువంటి వైద్య చికిత్సలు అందిస్తున్నారు, గర్భిణీ మహిళలకు అందించే సేవలు అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా పి.హెచ్.సి. పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను తీసుకుని వచ్చి అవసరమైన చికిత్స అందిస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. గర్భిణీ మహిళలకు అనీమియా ఉంటే చేపట్టే చర్యలను అడిగి తెలుసుకున్నారు. గైనిక్ సేవలు అవసరమైతే జిల్లా ఆసుపత్రికి 102 ద్వారా పంపుతామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య తక్కువగా నమోదు కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కొణిజర్ల ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. స్టోర్ రూం లోపాల ఉన్న మెనూ బోర్డును పిల్లలకు కనబడే విధంగా బయట ఏర్పాటు చేసి మెనూ ప్రకారం భోజనం అందించాలని,కూర గాయలు రోజు వారీగా తెచ్చుకుంటున్నార, ఒకే రోజు అన్ని రోజులకు సరిపడ తెచ్చుకుంటున్నార అని అడిగి తెలుసు కున్నారు. ఎప్పటికప్పుడు సరుకులను, నాణ్యతగా తెచ్చి సుచికరంగా వడ్డించి అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ, రోజువారీ మూడు పూటలా అందిస్తున్న ఆహారం, కోడిగుడ్లు, తదితర వివరాలను ఆరా తీశారు. తనికెళ్ళ లోని కస్తూరిబా బాలుర రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల సందర్శించి, కిచెన్, స్టోర్ రూమ్, టాయిలెట్లు, తరగతి గదులు పరిశీలించారు. మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ పట్టిక పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ, ఆహార భద్రత చట్టం అమలు క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులతో కలిసి పరిశీలించామని, ఇందులో గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ప్రతి పౌరుడికి పౌష్టిక ఆహారం హక్కుగా రాజ్యాంగబద్ధంగా అందిస్తూ ఆహార భద్రత చట్టం కల్పించిందని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నిర్వహణ, పిల్లల బరువు, ఎత్తు, పిల్లలకు బాలామృతం సరఫరా, ఎగ్, భోజనం మెనూ అన్ని పరిశీలించామని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం అవసరమని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పౌష్టికాహారం సరఫరాను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఆహార భద్రత చట్టంకు భంగం కలిగితే లబ్దిదారులు ఫిర్యాదు చేస్తే 25 శాతం ఫైన్ తో చెల్లించాల్సి ఉంటుందని, హక్కుల భగ్నం కలిగితే జిల్లా స్థాయిలో పి.డి. డి.ఆర్.డి.ఓ. లకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ధాన్యం నిల్వలను ఎలా భద్రపరుస్తున్నారు గోదాంలను పరిశీలిస్తున్నామని అన్నారు. వైద్య శాఖ పరిధిలో తీసుకుంటున్న చర్యలను, ఆస్పత్రులు పరిశీలిస్తామని, రేపటి రివ్యూలో అన్ని అంశాలు చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు మాజీ మంత్రి, తన్నీరు హరీష్ రావు ఖమ్మం జిల్లా పర్యటన





**ఖమ్మంనగరం, నవభూమి, నవంబర్20 :** ఈ నెల 21, 22 తేదీల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఖమ్మం జిల్లాల పర్యటించనున్నట్లు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటలకు లగచర్ల గిరిజన రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ సంఘీభావ ర్యాలీలో హరీష్ రావు పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్, అంబేద్కర్ సెంటర్ వరకు జరుగుతుందని అన్నారు. రేపు అనగా శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రత్తి మరియు మిర్చి రైతుల సమస్యలపై ఖమ్మం వ్యవసాయ మార్కెట్ సందర్శన మరియు రైతులతో ముఖాముఖి ఉంటుందన్నారు. 11 గంటలకు భీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం,తెలంగాణా భవన్ నందు మీడియా సమావేశం ఉంటుందని అన్నారు. మద్యాహ్నం 12 గంటలకు చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు బోజడ్ల ప్రభాకర్ కుటుంభ సభ్యులను మరియు కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసుతో జైలు జీవితం గడిపిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యను పరామర్శిస్తారన్నారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారని, మధ్యాహ్నం 1.00 గంటకు చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్షం వల్ల మృతి చెందిన రైతు గూని ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని మధుసూదన్ తెలిపారు.

## ఎస్ఆర్‌లు ఎక్కడ

**ఖమ్మం-నవభూమి :** ఖమ్మం జిల్లా విద్యాశాఖలో సర్వీస్ రిజిస్టర్ల(ఎస్ఆర్)కు భద్రత లేనట్లుగా కనిపిస్తున్నది. ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవుల కోసం ఇంటి నుంచి ఆఫీసుకు ఎస్ఆర్‌లను తీసుకెళ్లి తీసుకొస్తుండడంతో వాటి భద్రతపై అనుమానాలు కలిగిస్తున్నది. ఉద్యోగి నియామకమైనప్పటి నుంచి మొదలుకొని పదవీ విరమణ అనంతరం పింఛన్ చెల్లింపు వరకు జరిగే మార్పులన్నీ ఎస్ఆర్‌లో నమోదు చేస్తారు. ఉద్యోగి జీవితంలో ఎస్ఆర్(సేవా పుస్తకానికి) ఎనలేని ప్రాధాన్యం ఉంది. ఎస్ఆర్‌లో అన్ని వివరాలు నమోదు చేసి ధ్రువీకరించాల్సిన బాధ్యత కార్యాలయ అధికారిపై ఉంది. ఉద్యోగికి తన ఎస్ఆర్‌ను చూసుకొనే హక్కు ఉన్నప్పటికీ కార్యాలయ అధికారి మాత్రమే పర్యవేక్షించాలి. కానీ.. ఇందుకు భిన్నంగా విద్యాశాఖలో జరుగుతున్నది. కార్యాలయ అధికారి పర్యవేక్షణలో ఉండాల్సిన సిబ్బంది సర్వీస్ రిజిస్టర్లు కార్యాలయంలో కాకుండా సిబ్బంది ఇళ్ల వద్ద ఉంటున్నాయి. ఏడాది కాలంగా ఇదే పద్ధతిలో నిర్వహణ సాగిస్తున్నారు. ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవుల సమయంలో ఇళ్ల నుంచి తీసుకొచ్చి మళ్లీ ఎస్ఆర్‌లను తీసుకెళ్తున్నట్లు తెలుస్తున్నది.బాధ్యత ఎవరిది..ఉద్యోగికి సర్వీస్ పుస్తకం ఇవ్వాల్సిన అవసరం ఏర్పడితే ఉద్యోగి నుంచి ఒక అర్జీపత్రం తీసుకోవడం తప్పనిసరి. ఎస్ఆర్ అతడికి ముట్టినట్లుగా డిక్లరేషన్‌ను కూడా తప్పకుండా తీసుకోవాలి. దీనికి డ్రాయింట్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్(డీడీవో) పూర్తి బాధ్యుడిగా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఉద్యోగ జీవితంలో కీలకపాత్ర పోషించే ఈ సర్వీస్ రిజిస్టర్‌పై విద్యాశాఖలో పర్యవేక్షణ కొరవడింది. జీవో 152 ప్రకారం ఉద్యోగి బదిలీ అయిన సందర్భంలో కూడా అతడి ఎస్ఆర్.. బదిలీ అయిన కార్యాలయ అధికారికి పోస్టు ద్వారా పంపించాలి. కానీ.. బదిలీ అయిన ఉద్యోగికి సర్వీస్ రిజిస్టర్ ఇచ్చి పంపకూడదు. వీటన్నింటినీ పట్టించుకోని విద్యాశాఖ అధికారులు.. ఎస్ఆర్‌పై పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు.

## ప్రభుత్వంపై ప్రజాగ్రహం

**ఖమ్మం-నవభూమి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాగ్రహం మొదలైందని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు స్పష్టం చేశారు. కేవలం ఉచిత హామీలతోనే అధికారంలోకి రావడం, పాలన ప్రారంభించిన 11 నెలలైనా హామీల అమలులో ఘోర వైఫల్యం చెందడం వంటివే ఇందుకు కారణమని తేల్చిచెప్పారు. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే అని వర్గాల ప్రజల నుంచి ఇంత పెద్ద స్థాయిలో వ్యతిరేకతను తెచ్చుకున్నది దేశంలోకెల్లా రేవంత్ ప్రభుత్వం మాత్రమేనని ఎద్దేవా చేశారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకుల విధానాలను చూసిన ప్రజలు.. బీఆర్ఎస్‌కు ఆక్సీజన్‌ను అందిస్తున్నారని అన్నారు. సీఎం వ్యవహార శైలితో కాంగ్రెస్ నాయకులే అస్త్రసన్యాసం చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంపై రైతులు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులూ రైతులకు న్యాయం చేయలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నెస్పీ కాలువకు పడిన గండిని పూడ్చేందుకే ఈ ప్రభుత్వానికి నెల సమయం పట్టిందంటే.. ఇక రైతుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందని విమర్శించారు. రైతులేగాక మహిళలు, కూలీలు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా ఈ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని స్పష్టం చేశారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రజలు ఇప్పటి నుంచే ఈ విషయం గురించి చర్చించుకుంటున్నారని అన్నారు. అందుకని బీఆర్ఎస్ నాయకులు ఈ విషయాన్ని గమనించి ప్రజాక్షేత్రంలో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.